# జనపదం
JANAPADHAM

హైదరాబాద్ | మంగళవారం 27 ఆగస్టు 2024 | సంచిక: 1 సంపుటి: 80

తెలుగు దినపత్రిక




# చదవాల్సిందే..

## విద్యార్థులు కుట్రలకు బలికావొద్దు..

నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

త్వరలో 35 వేల ఉద్యోగాల భర్తీ

చదువుకు తగ్గ శిక్షణ లేకపోవడం దురదృష్టకరం

యువత కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ

15 రోజుల్లోగా యూనివర్సిటీలకు వీసీలు

సీఎం రేవంత్ రెడ్డి

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ


3

పుడ్చుడు.. కూల్చుడుకు మధ్య నడుస్తున్న రణం...

కత్తి అంచుమీద సాగుతున్న నడక...

అగాథం కొన మీద చేస్తున్న విన్యాసం...

**పట్టుదలకు, పట్టువిడుపునకు మధ్య బెట్టుగా సాగిస్తున్న సమరంలో విజయమో, వీర స్వర్గమో తేలడానికి సమయమున్నా., సాగుతున్న తీరే అందరిలో ఉత్కంఠ. స్వపక్షంలోని విపక్షపు స్వార్థపాలోచన.., విపక్షంలోని మిత్రపక్షపు చేయూత సైగలు.. వెరసి రెండు పడవలపై సాగుతున్న ప్రయాణపు బ్యాలెన్స్ పైనే అందరి గురి. మాఫీని మానియాగా ప్రచారం కల్పించిన ప్రతిపక్షం.., హైడ్రాను అనవసరం అన్నట్టుగా కలర్ పులుముతున్న అఖిలపక్షపు బలంలో ఒంటరైన సాహసం ఆఖరి వరకు వెళ్తుందా..? లేదంటే అడుగడుగుకు ఎదురవుతున్న ప్రతిఘటనలకే బలాన్ని ఖర్చు చేస్తూ మధ్యలోనే చేతులెత్తుతుందా...? అనేది ఇప్పుడు పెద్ద పశ్న. రుణం వరకు అంతా ఒక్కటిగానే అనిపించిన హస్తం బలం, హైడ్రా పరాక్రమణలతో వేరుపడిన చాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆఖరికి సీఎం అండ్ హైడ్రా టీం మీదే అన్నీ ఆధారపడ్డాయనే సంకేతాలు మాత్రం సుస్పష్టం.**



# కొసెళ్లేనా..?!

## కూల్చేనా.. కూలేనా..?

హైడ్రా.. మాఫీ.. మధ్యలో డ్రామా..?

- సీఎం రేవంత్ చాలెంజింగ్ టాస్క్
- పులిమీద స్వారీ.. దిగితే బలే..!
- సీఎం తీరుపై స్వపక్షంలోనే కుట్రలు..?
- చాపకింద నీరులా వేరుకుంపట్లు..
- ఏకమవుతున్న అఖిలపక్షం...?
- అద్భుత ఫలితమో..... నోటికి ఫలహారమో..?
- 'అప్పులు పూడ్చే.. అక్రమాలు కూల్చే..'
- ఆటలో బలయ్యేదెవరో..?

జనపదం, బ్యూరో

నిజానికి సీఎం రేవంత్ ఒంటరి పోరాటమిది. తన వెంట అంతా ఉన్నట్టుగా కనిపిస్తున్నా సహకారం అందించే వారు లేరంటే అతిశయోక్తి కాదు. ఆయన విజన్ కు తామే బలిపశువులు అవుతున్నామని స్వపక్షంలోని స్నేహితులే చాటుమాటుగా విమర్శిస్తున్నారు. దశాబ్దాలుగా ఏర్పాటు చేసుకున్న కోటలు కూలుతుంటే తట్టుకోవడం వారి వల్ల కావడం లేదు. అందుకే ఏ జెండా కిందా ఉన్నా, వ్యాపార వర్గం అంతా ఒక్కటే అన్నట్టుగా అన్ని పార్టీల ఆ బాపతు నేతలంతా ఒకే తాటిపైకి వచ్చారు. పైకి గంభీరంగా మాట్లాడుతున్నా లోపల మాత్రం సీఎంపై కోపాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు. అణుచుకుంటూ,అనుకూలమైన సమయం కోసం చూస్తున్నారు. ఇష్టంలేని వ్యక్తి అని ఇప్పటికే అధిష్టానంతో టచ్ లోకి ......(తరువాయి 3లో)

## కాల్చండి.. కూల్చకండి..

అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు..

- ఫాతిమా కాలేజీ కూల్చివేత వార్తలపై ఆందోళన..
- ఉచిత విద్యకే నిర్మాణమని వివరణ...
- తప్పుగా చూపుతున్నారని ఆరోపణ..
- కక్ష సాధింపుతోనే నోటీసులు..



3

## డెంగీ.. డేంజర్ బెల్స్..



- తెలంగాణలో 5 వేలు దాటిన కేసులు..
- హైదరాబాద్ లోనే హై రిస్క్..

జనపదం, బ్యూరో : తెలంగాణలో సీజనల్ వ్యాధులపై డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ తాజాగా డేటా విడుదల చేసింది. హై రిస్క్ డెంగీ కేసులు ఈ 2024 జనవరి 1వ తేదీ నుంచి ఆగస్టు 25 వరకు మొత్తం 5372 కేసులు నమోదు అయినట్లు పేర్కొంది. అత్యధికంగా హై రిస్క్ కేసులు హైదరాబాద్‌లో 1,852 నమోదమయ్యాయి. ఆ తర్వాత జిల్లాల వారీగా చూస్తే సూర్యాపేట 471, మేడ్చల్ మల్కాజిగిరి 426, ఖమ్మం 375, నల్గొండ 315, నిజామాబాద్ 286, రంగారెడ్డిలో 232 డెంగీ కేసులు నమోదయ్యాయి.

# జనాల్ని పిండుడేనా..?



- నాడు ఫ్రీ నేడు వసూళ్లా..?
- అధికారులకు టార్గెట్లు.. ప్రజలకు వేధింపులు..
- ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేయాలి
- ప్రజలు ఒక్క రూపాయి కట్టొద్దు
- ప్రభుత్వ మెడలు వంచుదాం
- ఎమ్మెల్యే హరీష్ రావు
- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి బహిరంగ లేఖ

జనపదం, బ్యూరో :

రాష్ట్రంలో ఎల్ ఆర్ఎస్ అమలకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎల్ఆర్ఎస్ ఫ్రీ అని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు డబ్బులు వసూలు చేస్తోందని ప్రశ్నించారు. ఒకవైపు రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతన్నలు ఆవేదన చెందుతున్నారని, మరోవైపు విష జ్వరాలతో సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలై, ఖర్చులు భరించలేక అల్లాడుతున్నారని లేఖలో పేర్కొన్నారు.

**ప్రజల వెంట పడటం సమంజసమా..**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతులు ఆవేదనలో ఉన్నారని మరోవైపు విషజ్వరాలతో సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలై ఖర్చులు భరించలేక అల్లాడుతున్నారని ఇలాంటి ప్రధానమైన సమస్యలను పరిష్కరించే ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన ......(తరువాయి 3లో)



# పల్లా లాక్కున్నడు..

- మా భూములు మాకు ఇప్పించండి..
- నీలిమా కాలేజీని కూల్చేయండి.....
- నాదెం చెరువు మధ్యలో అనురాగ్ యూనివర్సిటీ..?
- బాధితుల ఆందోళన..
- వెంకటాపూర్ గ్రామంలో ఉద్రిక్తత..

జనపదరం, మేడ్చల్:

పల్లాకు చెందిన గాయత్రి ఎడ్యుకేషనల్ ట్రస్టు తమ భూమిని కబ్జా చేసిందని మేడ్చల్ జిల్లా పోచారం పోలీస్ స్టేషన్ పరిధి వెంకటాపూర్ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన నీలిమా మెడికల్ కాలేజీని కూల్చేయాలని, తమ భూమిని తమకు ఇప్పటించానలి బాధితులు ఆందోళనకు దిగడంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పల్లా వర్గీయులు, బాధితులకు తోపులాట జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. వెంకటాపూర్ గ్రామ సర్వే రెవెన్యూ నెంబర్ 796 లోని 11ఎకరాల 20 గుంటలోని ఏడు ఎకరాల 20 గుంటలను గాయత్రి ఎడ్యుకేషనల్ సొసైటీతో రిజిస్ట్రేషన్ ......(తరువాయి 3లో)

చెరువు పోయింది.. చూసి పెట్టండి..

తుమ్మల చెరువుపై స్థానికుల ఆందోళన..

మొత్తం కబ్జా అయిందని ఆరోపణలు..

వెంచర్లు వెలసి నట్టు ఆధారాలు..

పోలీసులకు తుక్కుగూడ వాసుల ఫిర్యాదు..



## 'డీఎస్సీ' నిరసన..

సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ఎదుట డీఎస్సీ 2008 బాధితులు నిరసనకు దిగారు. ఫిబ్రవరిలో కేబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నేడు కోర్టులో తుది విచారణ రానున్న నేపథ్యంలో వెంటనే సబ్ కమిటీ నివేదిక పూర్తి చేసి నియామక తేదీని ప్రకటించాలని కోరారు. తాము ధర్నాకు దిగలేదని, కేవలం విన్నపం చేసుకోవడానికి మాత్రమే వచ్చామన్నారు. కాగా, అభ్యర్థులు భారీ సంఖ్యలో తరలిరావడంతో పోలీసులు బందోబస్తు పెంచారు. - జనపదం, హైదరాబాద్

# హస్తినకు అన్నయ్యా..?

20 మంది ఎమ్మెల్యేలతో పయనం..

- చెల్లెలికి స్వాగతం కోసమేనా..?
- నేడు కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు..
- ఢిల్లీకి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు..
- సానుకూలంగా రాకుంటే ధర్నా..?
- గతంలోనే వారం మకాం
- బీజేపీతో చర్చలు జరిగాయంటున్న కాంగ్రెస్
- విలీనం చేస్తారనే విమర్శలు

2





## దవాఖాన్ల కక్కుర్తి..?

- వైద్యం చేయకపోయినా చేసినట్టు బిల్లుల స్వాహా..
- సీఎంఆర్ఎఫ్ స్కామ్ పై కేసులు..
- 28 ఆస్పత్రులపై కేసులు నమోదు చేసిన సీఐడీ
- సుమారు రూ.100 కోట్లు హాంఫట్..
- హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నల్గొండల్లో ఆస్పత్రులు..

2

# నో గ్యారంటీ...?!

- ఫేక్ పత్రాలతో కాంట్రాక్ట్..?
- పొంగులేటి భారీ కుంభకోణం..
- రూ.4500 కోట్ల స్కామ్..?
- అడ్వాన్స్ గా రూ.217 కోట్లు...
- కరెంట్ కంపెనీలో 'రాఘవ' లీలలు..

2



## జూరాలకు వరద..

- 24 గేట్లు ఎత్తి దిగువకు విడుదల..

**మరో నాలుగు రోజులు పరిస్థితి : డ్యామ్ అధికారులు**

కృష్ణా ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న వర్షాలతో జూరాల ప్రాజెక్ట్ కు మళ్లీ వరద వస్తోంది. మూడు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా వరద పెరగడంతో అధికారులు 24 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 99 వేల క్యూసెక్కులు వస్తుండగా.. లక్షా 33 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. భారీగా వరద వస్తుండటంతో మొత్తం 11 యూనిట్లలో 435 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. మరో నాలుగు రోజుల పాటు వరద అలాగే కొనసాగే అవకాశం ఉందని డ్యాం అధికారులు అంచనా వేస్తున్నారు. - జనపదం, నాగార్జున సాగర్

# హస్తినాకు అన్నయ్య..

- కవితకు ఘన స్వాగతం కోసమేనా..
- నేడు బెయిల్ పిటీషన్‌పై తీర్పు..
- 20 మంది ఎమ్మెల్యేలతో హస్తినకు వెళ్లిన కేటీఆర్
- సానుకూలంగా వస్తే ఘన స్వాగతం లేదంటే ధర్నా
- ఢిల్లీలో గతంలోనే వారం రోజులు మకాం
- బీజేపీతో చర్చలు జరిగాయంటున్న కాంగ్రెస్
- గులాబీని కమలంలో విలీనం చేస్తారనే విమర్శలు
- తాజాగా ఎమ్మెల్యేలతో ఢిల్లీ టూర్‌పై రాజకీయ చర్చ
- కవిత బెయిలా.. పార్టీ విలీనమా అంటూ సెటైర్లు

**జనపదం, బ్యూరో:** తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటీషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం తీర్పు వెలువరించనుంది. ఆ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మళ్లీ ఢిల్లీ వెళ్లారు. ఆయన తన వెంట పలువురు కీలక నేతలను, ఎమ్మెల్యేలను వెంట పెట్టుకుని వెళ్లడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కవితకు ఈ సారి బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ శ్రేణులు పూర్తి నమ్మకంతో ఉన్నాయి. అందుకే ఆమెను సాదరంగా తోడ్కొని రావడానికి కేటీఆర్ టీమ్ హస్తిన వెళ్లిందనే చర్చ సాగింది. మూకుమ్మడిగా ఢిల్లీ వెళ్లడంతో బీఆర్ఎస్ వ్యూహంపై అంతా ఆయోమయం నెలకొన్నది. బీఆర్ఎస్ కొత్త ప్లాన్ వేస్తోందా? ఆ పార్టీకి చెందిన 20 ఎమ్మెల్యేలు ఢిల్లీకి ఎందుకు వెళ్లారు..? కవిత బెయిల్‌పై వస్తుందని కచ్చితమైన సంకేతాలు ఉన్నాయా, కవితకు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పేందుకు ఢిల్లీకి ఎమ్మెల్యేలను తీసుకెళ్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### బీజేపీతో దోస్తీకేనా..

బీజేపీతో దోస్తీ కట్టేందుకు బీఆర్ఎస్‌కీలక నేతలు చర్చలు సాగించారనే ప్రచారం రాష్ట్రంలో సాగింది. దీనిపై అధికార కాంగ్రెస్ కూడా వ్యాఖ్యలు చేసింది. బీజేపీ మాత్రం కొట్టి పారేసింది. అయితే, ఇప్పుడు ఉన్నట్టుండి ఢిల్లీకి కేటీఆర్ ఎమ్మెల్యేలను ఢిల్లీకి తీసుకెళ్లడంపై అనుమానాలకు తావిస్తోంది. బీజేపీ పెద్దలతో మాట్లాడానికేనా అనే అనుమానాలు కొన్ని వర్గాలు వ్యక్తం చేస్తుండగా.. చర్చల కోసం రెండువారాల కిందట ఒక్కసారి వెళ్లారని, కేటీఆర్, హరీష్‌రావు ఢిల్లీకి వెళ్లి, దాదాపు వారంరోజులు పాటు అక్కడే మకాం వేసిన విషయం విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీజేపీలో కారు పార్టీని కలిపేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియా చిట్‌చాట్‌లో ఇదే విషయాన్ని సూచన ప్రాయంగా తెలిపారు. కారు పార్టీ కలిసిపోవడం ఖాయమని, కాకపోతే పదవులపై తుది చర్చలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రచారం జరుగుతుండగానే..

### ఏం చేయబోతున్నారు..?

కేటీఆర్ తో పాటుగా ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు వెళ్లడం రాజకీయంగా ఆసక్తికరంగా మారుతోంది. ఢిల్లీ పర్యటనలో కేటీఆర్ ఏం చేయబోతున్నారు..ఎవరిని కలుస్తారనేది కొత్త చర్చగా మారింది. అటు పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన అనర్హత వేటు కోసం బీఆర్ఎస్ న్యాయ పోరాటం చేస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఐదు నెలలుగా జైలులో ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టు, రౌస్ అవెన్యూ కోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించినప్పటికీ అన్ని చోట్ల ఎదురు దెబ్బలే తగిలాయి. అయితే మంగళవారం సుప్రీం కోర్టులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన బృందంతో ఢిల్లీకి పయనమయ్యారు. ఈ సారి సుప్రీంలో కవితకు బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ నేతలు విశ్వాసంతో ఉన్నారు. ఈ నమ్మకంతోనే కేటీఆర్ తనతోపాటు 20 మంది ఎమ్మెల్యేలను హస్తినకు తీసుకెళ్తున్నారని చర్చ జరుగుతోంది. జైలులో సుదీర్ఘంగా ఉన్న కారణంగా కవిత అనారోగ్యం గురవుతున్నారని ఇప్పటికే న్యాయవాదులు కోర్టుకు నివేదించారు. కవితకు బెయిల్ పైన ఉత్కంఠ వేళ కేటీఆర్ పార్టీ ఎమ్మెల్యేలతో ఢిల్లీలో మకాం వేస్తున్నారు. అదే సమయంలో బెయిల్ రాకపోతే ఢిల్లీ కేంద్రంగా కేటీఆర్ మరో ఆలోచనతో ఉన్నారా అనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.



తాజాగా 20 మంది ఎమ్మెల్యేలను ఢిల్లీకి తీసుకెళ్లాలని కేటీఆర్ ప్లాన్ చేసినట్లు సమాచారం.

### కవితకు బెయిల్..?

ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక తీర్పు మంగళవారం వెలువడనుంది. ఈ కేసులో నిందితురాలు, ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై తీర్పు అనుకూలంగా వస్తోందని భావిస్తున్నారు. ఈసారి ఆమెకు బెయిల్ ఖచ్చితంగా వస్తుందని బీఆర్ఎస్ శ్రేణులు బలంగా నమ్ముతున్నాయి. ఈ కేసులో మనీష్ సిసోడియాకు బెయిల్ వచ్చిందని, కావున కవితకు వస్తుందని బయటకు చెబుతున్నారు. గడిచిన రెండు వారాల నుంచి కవితకు బెయిల్ వస్తుందని ఎక్కువగా బీఆర్ఎస్‌లో టాక్ వస్తుంది. దీంతో తీహార్ జైలు బయట కవితకు గ్రాండ్‌గా వెల్కమ్ చెప్పేందుకు ఎమ్మెల్యేలను హస్తినకు తీసుకెళ్లాలని ఆ పార్టీ అధిష్టానం రెడీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. బెయిల్ వస్తుందని నమ్మకం ఉండడం వల్లే ఎమ్మెల్యేలను ఢిల్లీకి తీసుకెళ్తున్నారా రాజకీయ వర్గాల్లో సెటైర్లు కూడా వేస్తున్నారు. ఇదే సమయంలో కమలంతో కారు పార్టీ విలీనం అయిపోయిందనే వార్తలు.. మరింత బలాన్ని చేకూర్చింది. కేటీఆర్ ఢిల్లీ టూర్ తర్వాత పార్టీని కలిపే వ్యవహారం ఓ కొలిక్కి రావడం ఖాయమని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి.

### కీలక పరిణామం..

కవితకు ఒకవేళ బెయిల్ రాని పక్షంలో.. అందరికీ బెయిల్ ఇచ్చి.. కవితకు మాత్రమే ఎందుకు ఇవ్వట్లేదంటూ సీబీఐ, ఈడీ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నాకు దిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు.. కవిత అనారోగ్యం కూడా ఉండటంతో బెయిల్ ఇవ్వొచ్చని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. మొతంగా ఢిల్లీ వేదికగా అటు బెయిల్ ఇచ్చినా.. ఇవ్వకపోయినా కీలక పరిణామం చోటుచేసుకునే అవకాశం మాత్రం ఉంది.

# వేములవాడ ఆలయంలో అవినీతి

## ఉద్యోగుల సస్పెన్షన్.. బదిలీ వేటు.. విజిలెన్స్ కఠిన చర్యలు



**జనపదం, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో అవినీతి పీఠాలు కదులుతున్నాయి. విజిలెన్స్ ఆరోపణల నేపథ్యంలో ఓ కాంట్రాక్ట్ ఉద్యోగిని సస్పెండ్ చేసి, మరో ఉద్యోగిని సంబంధిత ఏజెన్సీకి సరెండర్ చేస్తూ ఈవో వినోద్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జూనియర్ అసిస్టెంట్‌కు వేతనంలో కోతకు ఆదేశాలు చేశారు. కళ్యాణ కట్టలో భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు రావడంతో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు రికార్డ్ అసిస్టెంట్లు, ఒక పరిచారికను కూడా బాధ్యతలు నుంచి తప్పించారు. ముగ్గురు పర్యవేక్షకులతోపాటు 9 మంది సీనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, 5 రికార్డ్ అసిస్టెంట్లు ఒక పరిచారికతో కలిపి 20 మంది ఉద్యోగులకు అంతర్గత బదిలీలు చేస్తూ ఈవో వినోద్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

# కారులో గొర్రెల చోరీ..

## అర్ధరాత్రి కాస్లీగా వచ్చి దొంగతనాలు..

**జనపదం, ఖమ్మం:** కొత్తకొత్త ఐడియాలతో.. దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. తాజాగా సరికొత్తగా.. కారులో వచ్చి..సైలెంట్ గా దోచుకెళ్లే వారి దొంగతెలివి వెలుగు చూసింది. మంచిగా రెడీ అవుతారు.. దర్జాగా కారులో తిరుగుతుంటారు.. కానీ.. చేసే పని మాత్రం దొంగతనం. అదికూడా మేక, గొర్రెపోతులను ఎత్తుకుపోతుంటారు.. అలా మేకపోతులను ఎత్తుకుపోతూ దొంగల ముఠా పోలీసులకు చిక్కింది. కారులో వచ్చి గొర్రెలు, మేకలు దొంగతనం చేసి విక్రయిస్తున్న ముఠాను ఖమ్మం పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో దేవేంద్రం అనే వ్యక్తి ఇంట్లోకి చొరబడిన దొంగలు ఇంటి ముందు కట్టేసి ఉన్న 2గొర్రెలు, ఒక మేకపోతును కారులో తీసుకుని వెళ్లారు. అయితే వల్లభి సమీపంలో పెట్రోలింగ్ పోలీసులు అనుమానంతో కారును ఆపారు. జీవాల గురించి ఆరాతీయగా.. పొంతన లేని సమాధానం చెప్పారు. దీంతో పోలీసులు దొంగలను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు వారిపై దొంగతనం కేసు నమోదు చేశారు. ఆ తర్వాత గొర్రెలు, మేకపోతును యజమానికి అప్పగించారు. గతంలో కూడా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు జరిగినట్లు పోలీసులు తెలిపారు.

# ఎస్సారెస్పీకి పోటెత్తుతున్న వరద



**జనపదం, బ్యూరో:** శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి 24 గంటలలో మూడు టీఎంసీల వరద నీరు వచ్చి చేరిందని ఏఈఈ వంశీ తెలిపారు. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో విష్ణు ప్రాజెక్టు నుంచి రెండు రోజులుగా విడుదల చేసిన మిగులు జలాలతో ఎస్సారెస్పీ రిజర్వాయర్ లో నీటిమట్టం పెరిగిందన్నారు. మధ్యాహ్నం 1.25 నిమిషాలకు విష్ణుపురి ప్రాజెక్ట్ గేట్లను మూసివేయడంతో ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో తగ్గే అవకాశం ఉందన్నారు. నిజామాబాద్ నిర్మల్ జిల్లా గోదావరి పరివాహక ప్రాంతాలలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులోకి వరద వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సీజన్లో ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాల నుంచి రిజర్వాయర్లోకి 57 టీఎంసీల వరద వచ్చిందన్నారు. కాకతీయ 3 వేలు, లక్ష్మి కాలువకు 50 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుందన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091.00అడుగులు 80.5 టీఎంసిలు సామర్థ్యం కాగా ఆదివారం నాటికి 1083.50 అడుగులు 55 టీఎంసీల నీటి నిల్వ ఉందని ఎస్సారెస్పీ అధికారులు తెలిపారు.

# కొసెల్లేనా..?!

(మొదటిపేజీ తరువాయి) వెళ్లిన కొందరు ఇప్పుడు హైడ్రా ఒంటెత్తు పోకడను సాకుగా చూపి అవకాశం కోసం ఆశగా గమనిస్తున్నారు.

### ఒంటరి నిర్ణయాలతో ఏకాకిగా..?

రేవంత్ తాను సాదాసీదా నాయకుడిగా ఉన్నప్పటి నుంచి గమనించిన సంపద దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని తీసుకున్న నిర్ణయం నిజంగా సాహసోపేతమే. ఎడాపెడా చెరబట్టిన ఆస్తులను విడిపించడానికి ఆయన ఎంచుకు న్న పంథా ఎవరికీ మింగుడుపడడం లేదు. సంప్రదించారో లేదో తెలియదుకానీ ముఖ్యమంత్రి తెగింపునకు అన్ని పార్టీల్లోని మహామహ నాయకులే హడలుతున్నారు. ఇక స్వపక్షంలోని పెద్ద తలలు ఎక్కడ పలుచనవుతామోనని పైకి మాత్రం భేష్ అంటూ తేలు కుట్టిన దొంగల్లా నక్కినక్కి దాక్కుంటున్నారు.

### రుణమాఫీ సెమీస్..

రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ అనేది కాంగ్రెస్ సర్కార్ చారిత్రక నిర్ణయం. సీఎం అనుకున్నది సాధించే దిశగా కదులుతుంటే ప్రతిపక్షం అన్యాయమైన రైతులను ఒక్కటి చేయడానికి నడుం బిగించాయి. ఇప్పటికే బంద్ పిలుపులు, ధర్నాలు, రైతుల నుంచి ఫిర్యాదుల స్వీకరణలతో నానా హంగామా సృష్టించింది. అదివచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దనే పట్టుదలతో ఉంది. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలకు అంతగా అవగాహన లేకనో మరేమోగానీ బీఆర్ఎస్ ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు నానా అవస్థలు పడుతున్నారు. పైగా ఒక్కో నేత ఒక్కో లెక్క చెబుతూ సర్కార్ లెక్కలన్నీ తప్పులే అనే తీరుగా హస్తం మంత్రులే స్వయంగా ఆధారాలు ఇస్తున్నారు. మూ డు విడతల్లో మొత్తం మాఫీ చేశామని ముఖ్యమంత్రి పేర్కొంటుంటే, కేవలం 22 లక్షల మందికే మాఫీ అయినట్టుగా ఆయా అమాత్యులు చెప్పిన వివరాలు చూస్తే తెలుస్తోంది.

### ప్రశ్నలకు నో ఆన్సర్..

కాంగ్రెస్ సర్కార్ మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేశామని గర్వంగా చెప్పుకుంటున్న విషయం తెలిసిందే. కానీ ఒక్కో విడతలో చేసిన మాఫీ ఎంతా..? లబ్ధిపొందిన రైతులెందరు..? తీసు కున్న ప్రాతిపదిక ఏంటి..? జరగని వారికి తీసుకునే చర్యలేంటి..? మళ్లీ రుణాలు ఇవ్వడానికి బ్యాంకుల కు ఇచ్చిన గైడ్ లైన్స్ ఏంటి..? అనే బీఆర్ఎస్ సవాళ్లకు ఒక్కటంటే ఒక్కటి కూడా సమాధానం స్పష్టంగా ఇచ్చిన దాఖలాలు లేవు. దీంతో రుణమా ఫీ విషయంలో స్పష్టత లోపించిందనే విషయాన్ని సర్కారే తప్పని సరై ఒప్పుకోవాల్సిన దుస్థితి.

### హైడ్రాతో మరింత హైరానా..

చెరువులను చెరబట్టిన బడాబాబుల భరతం పట్టడానికి ఏర్పాటు చేసిన హైడ్రా ఇప్పుడు రేవంత్ ను ఏకాకిని చేసింది. సినీ ప్రముఖులు, రాజకీయ పెద్దలు, వీఐపీలు, ఇతర ఉన్నత వర్గాలకు చెందిన ఆస్తులను అడ్డూఅదుపు లేకుండా, ఆధారాలు లేవనే సాకుతో కాంగ్రెస్ సర్కార్ నేలమట్టం చేయిస్తున్నది. అందరినీ ఎదిరించి హైడ్రాకు పూర్తి బలాలను అందించిన సీఎం ఇప్పుడు అన్ని వర్గాలకు వ్యతిరేకిగా మారారు. ప్రజలకు మంచి చేయడం ఎవడికి కావాలి.., నాయకులుగా మమ్మల్ని కాపాడుకోవాల్సిన వ్యక్తి అలా చేయడం ఏంటని ఇతర పార్టీలతో పాటు స్వయానా కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా రేవంత్ మీద అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలకు ఫండ్స్, సమావేశాల సమయం లో అయ్యే చెల్లింపులు, కావాల్సిన ఏర్పాట్లను భరించే తమకే పంగనామం పెట్టేందుకు చూస్తున్నారని మండిపడుతున్నారు. మొన్నటి వరకు అంతా సీఎంకు సపోర్టు గా ఉన్నవారు హైడ్రా రంగప్రవేశంతో కప్పుకున్న తోలును తొలగించుకుని అసలు రూపాలను ప్రదర్శిస్తున్నాయి.

### తేడా వస్తే గోవిందా..

సీఎం మాఫీ, హైడ్రాల టఫ్ ఇష్యూ ల మధ్య యాత్ర సాగిస్తున్నారు. ఎన్నో ఒత్తిళ్లు, మరెన్నో విమర్శలు.., అయినా ధైర్యం కోల్పోకుండా ముందుకెళ్తూనే ఉన్నారు. కాళ్లు పట్టుకుని లాగే వాళ్లను తప్పుకుంటూ, వెనక నుంచి తన్నే వాళ్లను గమనించుకుంటూ, వెంటే నడుస్తూ కాళ్లల్లో కాళ్లు వాళ్లను దూరంపెడుతూ నడక సాగిస్తున్నారు. హైడ్రాలో బడాబడా నాయకులు, సెలబ్రిటీలు విలువైన ఆస్తులను కోల్పోతుండడంతో అందరూ కలిసి సీఎంపై కక్ష కట్టారు. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్టుగా పార్టీలతో సంబంధం లేకుండా కబ్జాదారులంతా ఏకమై ఆయనను ఏకాకిని చేసే యత్నం చేస్తున్నారు. ఇంత వివాదాస్పమైన విషయాల పట్ల సీఎం అనుసరిస్తున్న మొండి తనాన్ని చివరి వరకు కొనసాగించేలా బలం కూడగట్టుకుంటారా.. లేదంటే ఎవరెవరి ఒత్తిళ్లో, మరెవరి బ్రేకులకు తలొగ్గి మధ్యలోనే కాడి ఎత్తేస్తారా..? అనేది కాలమే తేల్చాలి. ఒక రకంగా చెప్పాలంటే సీఎం పులిపై స్వారీ చేస్తూ బ్యాలెన్స్ ను కాపాడుకుంటేనే చివరి వరకు నడకు సాగించగలడు గానీ, ఏ మాత్రం పట్టు తప్పినా పులికే ఆహారం అవాల్సిన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అదే జరిగితే రాజకీయంగానే కాదు వ్యక్తిగతంగా కూడా ఎంతో కోల్పోవాల్సి వస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఏదిఏమైనా ఇది కొసెల్లుతుందా.. మునుగుతుందా.. అనేది చూడాలిమరి..

# అక్రమ నిర్మాణం ఎక్కడున్నా కూల్చుడే

- అన్ని జిల్లాల్లో త్వరలోనే చర్యలు..
- ఆక్రమణలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి..
- మంత్రి పొన్నం ప్రభాకర్



**జనపదం, హైదరాబాద్:** ప్రకృతి పరిరక్షణ, చెరువుల రక్షణ కోసం హైదరాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్రమ కట్టడాల కూల్చివేత తప్పదని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ముందుగా రాజధాని నగరం హైదరాబాద్ తర్వాత అన్ని జిల్లాల్లో ఆక్రమణలకు గురైన చెరువులను పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... భౌగోళిక పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యం నుండి పర్యావరణాన్ని కాపాడుకోవడానికి చెరువుల పరిరక్షణ కార్యక్రమాలు నడుస్తున్నాయని చెప్పారు. గతంలో ఉన్న చెరువుల రికార్డులకు అనుగుణంగా కాపాడే ప్రయత్నం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షణ కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో చెరువుల గురించి సమాచారం తెలిసిన స్థానికులు, స్వచ్ఛంద సంస్థల వారు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. హైడ్రా నిర్వహిస్తున్న కార్యకలాపాలపై ప్రజల నుంచి మంచి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనికి ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. 33 జిల్లాల్లో ఎక్కడైనా గ్రామాలు, మండలాలు, పట్టణాలు, మున్సిపాలిటీ చెరువులు ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాల్లో ఉన్నఎడల మీకున్న అవగాహన, ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం ఎవరిమీద రాజకీయకక్షలకు పాల్పడటం లేదని ఆయన స్పష్టం చేశారు.



# రుణమాఫీకి రైతు భరోసా యాప్..

**జనపదం, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం రూ. 2 లక్షల రైతు రుణమాఫీ పథకం అమలు చేసిన సంగతి తెలిసిందే. మొత్తం మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. మొత్తం రూ. 31 వేల కోట్లు రైతుల అకౌంట్లలో జమ చేసినట్లు సర్కా ర్ వెల్లడించింది. అయితే కొందరు రైతులకు అర్హత లు ఉన్నా రుణమాఫీ వర్తించలేదు. దీంతో బాధిత రైతులతో పాటు బీఆర్ఎస్, బీజేపీ కాంగ్రెస్ తీరుపై నిరసన తెలుపుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టింది.

### భరోసా యాప్..

రైతుల కోసం కాంగ్రెస్ సర్కార్ 'రైతుభరోసా పంట రుణమాఫీ యాప్'ను రాష్ట్ర వ్యవసాయశాఖ రూపొందించింది. ఈ యాప్‌ను అన్ని జిల్లాల వ్యవసాయాధికారులు, డివిజన్, మండల అధికారులు, విస్తరణాధికారులకు పంపించింది. మంగళవారం నుంచి అర్హులై ఉండి రేషన్‌కార్డు లేక, ఇతర కారణాల వల్ల రుణమాఫీ వర్తించని రైతుల వివరాల నమోదు చేయాలని ఆదేశించింది. రుణమాఫీ వర్తించని వారి ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయి సమాచారం తెలుసుకొని యాప్‌లో నమోదు చేయాలని మార్గదర్శకాలు జారీ చేసింది. నమోదు అనంతరం రైతుల నుంచి ధ్రువీకరణపత్రం తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలని సూచించింది.

### రూ.2లక్షలకు పైగా ఉన్న వారికి ఊరట

రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయా రైతుల నుంచి అదనపు మొత్తాల వసూలు చేయాలని సర్కార్ బ్యాంకులకు లేఖ రాసింది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదన్న కారణంతో ప్రస్తుతం బ్యాంకులు రైతుల నుంచి అదనపు మొత్తాలను తీసుకోవడం లేదు. తాజా గా ఆయా రైతులకు ఊరటనిచ్చేలా బ్యాంకులకు లేక రాసింది.

# దవాఖాన్ల కక్కుర్తి..?

- వైద్యం చేయకపోయినా చేసినట్టు బిల్లుల స్వాహా..
- సీఎంఆర్ఎఫ్ స్కామ్‌పై కేసులు..
- 28 ఆస్పత్రులపై కేసులు నమోదు చేసిన సీఐడీ
- సుమారు రూ.100 కోట్లు హాంఫట్..
- హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నల్గొండల్లో ఆస్పత్రులు..

**జనపదం, క్రైం బ్యూరో:** తెలంగాణలో వెలుగులోకి వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కుంభకోణం వ్యవహారంలో సీఐడీ అధికారులు దూకుడు పెంచారు. ఫేక్ బిల్లులతో సీఎంఆర్ఎఫ్ నిధులు మింగేసేందుకు ప్లాన్ చేసిన వారికి తెలంగాణ సీఐడీ షాక్ ఇచ్చింది. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, కరీంనగర్, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని 28 ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలపై కేసు పెట్టారు. వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రోగులు లేకుండా, వైద్యం చేయకుండా.. కేవలం కాగితాల్లోనే పెద్ద జబ్బులున్నట్లు పేర్కొంటూ తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో సీఎంఆర్ఎఫ్ నిధులను డ్రా చేస్తున్నారంటూ గతేడాది రెవెన్యూ శాఖ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ స్కాం బయటపడింది. ఈ స్కామ్‌లో ఆసుపత్రుల సిబ్బంది, లోకల్ లీడర్లు, అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది.

### ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది కలిసి

గతేడాది ఏప్రిల్‌కు ముందు ఆస్పత్రులు ఈ దందాను నిర్వహించినట్లు ఎఫ్ఐఆర్‌లో సీఐడీ వెల్లడించింది. నకిలీ బిల్లులతో ప్రైవేటు ఆసుపత్రులు ముఖ్యమంత్రి సహాయనిధి డబ్బులను దుర్వినియోగం చేస్తున్నాయనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది కలిసి నిధులు దోచేశారని తన ఎఫ్ఐఆర్‌లో తెలిపింది. దీనిపై సచివాలయ రెవెన్యూ మంత్రిత్వ శాఖ సెక్షన్ ఆఫీసర్ డీఎస్ఎన్ మూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన కుంభకోణం వెలుగులోకి రావడంతో.. సీఎం రేవంత్ రెడ్డి సీఐడీ విచారణకు ఆదేశించారు. ఈ కుంభకోణానికి పాల్పడిన ఆస్పత్రులపై సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇది చాలా పెద్ద స్కామ్ అని (రూ.100 కోట్లు) సీఐడీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ స్కామ్‌లో ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తును వేగవంతం చేశారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం.. మోసానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. పలు ఆస్పత్రులపై ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదవ్వడంతో సీఎం సహాయ నిధి జాబితా నుంచి తొలగించారు. ఇదిలా ఉండగా, ఈ కేసులో గతంలోనే మాజీ మంత్రి, ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు వద్ద టాడా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేసే వ్యక్తిపై సైతం కేసు నమోదైంది.




### ఎఫ్ఐఆర్ నమోదైంది ఈ ఆస్పత్రులపైనే...

**హైదరాబాద్**
★అరుణ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఐఎస్ సదన్ ఎక్స్ రోడ్
★శ్రీ కృష్ణ హాస్పిటల్, సైదాబాద్
★జననీ హాస్పిటల్, సైదాబాద్
★హిరణ్య హాస్పిటల్, మీర్‌పేట్
★డెల్టా హాస్పిటల్, హస్తినాపురం
★శ్రీ రక్ష హాస్పిటల్, బీఎన్ రెడ్డి నగర్
★ఎంఎంఎస్ హాస్పిటల్, సాగర్ రింగ్ రోడ్
★ఏడీఆర్ఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శారదానగర్
★ఎంఎంవీ ఇందిరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట
★శ్రీ సాయి తిరుమల హాస్పిటల్, బైరామల్గూడ

**ఖమ్మం**
★శ్రీ శ్రీకరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
★గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
★డా. జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్
★శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
★శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
★వైష్ణవి హాస్పిటల్
★సుజాత హాస్పిటల్
★కొత్త అమృత హాస్పిటల్
★ఆరెంజ్ హాస్పిటల్
★మెగశ్రీ హాస్పిటల్, బోనకల్

**నల్గొండ**
★నవీనా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ
★మహేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ
★అమ్మ హాస్పిటల్, రైల్వే స్టేషన్ రోడ్

**కరీంనగర్**
★సప్తగిరి హాస్పిటల్, జమ్మికుంట
★శ్రీ సాయి హాస్పిటల్, పెద్దపల్లి


**వరంగల్**
★రోహిణి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్, హన్మకొండ

**మహబూబాబాద్**
★శ్రీ సంజీవిని హాస్పిటల్
★సిద్ధార్థ హాస్పిటల్

# పొంగులేటి భారీ కుంభకోణం..?

## రూ.4500 కోట్ల స్కామ్..! ఫేక్‌గ్యారంటీలతో మోసం

## రంగంలో ఆర్బీఐ, కేంద్ర ఆర్థిక శాఖ..!



**జనపదం, బ్యూరో:** మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి ఫేక్ గ్యారెంటీల కుంభకోణం సం చలనంగా మారింది. యూరో ఎగ్జిమ్ బ్యాం కు తీగ లాగితే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బడా కాంట్రక్టర్ల డొంక కదులుతోంది. దీంతో పొంగులేటి మోసాలు ఒక్కొక్కటిగా వెలుగు లోకి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వాన్ని పొంగులేటి వేల కోట్లల్లో మోసం చేశారనే వార్తలు చర్చనీయాంశమవుతున్నాయి. ఏపీఎస్‌పీడీసీఎల్‌తో పాటు ఏపీఈపీడీసీఎల్‌తోనూ పొంగులేటికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఒప్పందం చేసుకుంది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎస్పీడీసీఎల్ నుంచి రూ.2,451 కోట్లు, అలాగే ఈపీడీసీఎల్ నుంచి రూ.2,043 కోట్ల విలువైన కాంట్రాక్టులు దక్కాయి. మొత్తంగా వీటి విలువ రూ.4,500 కోట్లు. ఇప్పటికే ఈ రెండు సంస్థల నుంచి పొంగులేటి సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ రూ.217 కోట్లు అడ్వాన్సు కూడా తీసుకుంది. ఎస్పీడీసీఎల్ నుంచి రూ.115 కోట్లు, అలాగే ఈపీడీసీఎల్ నుంచి రూ.102 కోట్లు వచ్చాయి. అయితే ఈ మొత్తం కాంట్రాక్టుకు పొంగులేటి ఫేక్ బ్యాంకు గ్యారెంటీలు సమర్పించారనేది ప్రధాన ఆరోపణ. ఇప్పటికే ఇచ్చిన గ్యారెంటీ గడువు ముగిసిందని సదరు సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు లేఖ కూడా రాసింది. దేశంతో సంబంధం లేని బ్యాంకు ద్వారా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫేక్ బ్యాంకు గ్యారెంటీలు సమర్పించారు. కేవలం రూ.8 కోట్ల విలువైన యూరో ఎగ్జిమ్ బ్యాంకు.. రూ.వేల కోట్ల గ్యారెంటీలు ఇవ్వడం వెనుక వేల కోట్ల స్కామ్ జరిగింది. మేఘా లాంటి బడా కాంట్రాక్ట్ సైతం ఈ కుంభకోణంలో భాగమే. దొంగ బ్యాంకు గ్యారెంటీలతో వేల కోట్ల ప్రజాధనాన్ని కాంట్రాక్టు సంస్థలు నొక్కేస్తున్నాయి. ఈ మొత్తం కుంభకోణంలో ఎస్బీఐ, యూబీఐ బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ అంశంపై పొంగులేటి ఇప్పటి వరకూ స్పందించలేదు.ఈ దొంగ బ్యాంకు గ్యారెంటీల వ్యవహారాన్ని పరిశీలించాలని సీబీఐకి ఆర్బీఐ లేఖ రాసిన సంగతి తెలిసిందే. యూరో ఎగ్జిమ్ బ్యాంకు వ్యవహారంపై స్పందించిన కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం.. కేంద్ర ఆర్థిక శాఖ, ఆర్బీఐలకు లేఖ రాశారు.

# చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించిన తెలంగాణ వక్ఫ్ బోర్డు

**జనపదం, హైదరాబాద్:** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ సర్కారు తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ వక్ఫ్ బోర్డు వ్యతిరేకించింది. ప్రతిపాదిత బిల్లు వక్ఫ్ సంస్థలను దెబ్బతీసేలా ఉందని బోర్డు పేర్కొంది. రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశమైంది. సమావేశంలో ఎంపీ, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీతో పాటు బోర్డు సభ్యుల పాల్గొన్నారు. చట్ట సవరణ కోసం ఏర్పాటు చేసిన జాయింట్ వర్కింగ్ కమిటీని కలిసి బోర్డు అభిప్రాయం తెలపాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అలాగే, బీజేపీయేతర రాష్ట్రాలకు చెందిన బోర్డుల చైర్మన్లు, సీఈవోలతో సమావేశం కావాలని నిర్ణయించామని ఒవైసీ పేర్కొంది. కేంద్రం తీసుకొచ్చిన అప్రజాస్వామిక వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తిరస్కరించిన మొదటి బోర్డు తెలంగాణ వక్ఫ్ బోర్డు అని ఒవైసీ తెలిపారు. బిల్లు తిరస్కరణకు మద్దతు ఇచ్చిన సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# నేడు గవర్నర్ ఆలయాల పర్యటన

## యాదాద్రి, రామప్ప, కోటగుళ్ల సందర్శన

**జనపదం, బ్యూరో:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ నెల 27వ తేదీన యాదాద్రి, రామప్ప, కోటగుళ్ల పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీలక్ష్మీనరసింహ స్వామికి గవర్నర్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. యాదాద్రిలో మంగళవారం బ్రేక్ దర్శన వేళల్లో మార్పులు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. భక్తుల బ్రేక్ దర్శన సమయం ఉదయం 10 గంటల నుంచి ఉదయం 10.30 గంటలకు మార్చినట్లు పేర్కొన్నారు. అంతరాలయ దర్శన సమయం ఉదయం 9.30 నుంచి ఉదయం 10 గంటలకు మార్చినట్లు తెలిపారు. యాదాద్రి నృసింహుడి దర్శనం అనంతరం వరంగల్ లోని రామప్ప, కోటగుళ్లను దర్శించుకోనున్నారు.

# జనాల్ని పిండుడేనా..?

(మొదటిపేజీ తరువాయి)
ప్రభుత్వం అది విడిచిపెట్టి ఎల్ఆర్ఎస్ ఫీజుల కోసం ప్రజల వెంట పడటం ఎంత మాత్రం సమంజసం కాదని హరీష్ రావు పేర్కొన్నారు.

**ప్రజల రక్త మాంసాలు పీల్చేందుకే..**

రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో మీరు హామీ ఇచ్చారని గుర్తు చేసిన హరీష్ రావు రాష్ట్రంలో ప్రజల పరిస్థితుల పైన ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించకుంటే లేఅవుట్లు రద్దు చేస్తామంటూ అధికారులు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ అధికారులకు టార్గెట్స్ పెట్టి మరీ ప్రభుత్వం 15 వేల కోట్లు వసూలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది అంటే ప్రజల రక్త మాంసాలను పీల్చడమేనని ఆయన విమర్శలు గుప్పించారు

**ఎల్ఆర్ఎస్ ఒక్క రూపాయి కట్టొద్దు**

ప్రజలు ఎవరు ఒక్క రూపాయి కూడా ఎల్ ఆర్ ఎస్ చెల్లించవద్దని హరీష్ రావు సూచించారు. ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ స్థాయి నుంచి పంచాయతీ కార్యదర్శి వరకు అధికార యంత్రాంగం మీద కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి చేస్తుందని మండిపడ్డారు. ప్రజలకు రోజు ఫోన్లు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఫీజులు చెల్లించకుంటే లేఅవుట్లు రద్దు చేస్తామంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారు.

**నాడు ఫ్రీ.. ఇప్పుడు ఫీజా..**

గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ప్రజల వద్ద నుంచి డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారో చెప్పాలని హరీష్ రావు ప్రశ్నించారు. నాడు ఫ్రీ ఫ్రీ అని హామీలు ఇచ్చి ఇప్పుడు ఫీజు ఫీజు అంటున్నారని ఎద్దేవా చేశారు. అపుడు ఎల్ ఆర్ ఎస్ కు ఫీజు వద్దన్న మీరు ఇప్పుడు అధికారం లోకి రాగానే అదే ఎల్ ఆర్ ఎస్ తో దందా చేస్తున్నారా? అప్పుడు కట్టొద్దని ఇప్పుడు కాటు వేస్తారా ? అని ప్రశ్నించారు. ప్రజలు దాచుకున్న సొమ్మును నిలువునా దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ఓడ దాటే దాక ఓడ మల్లన్న, ఓడ దాటినంక బోడి మల్లన్న చందంగా కాంగ్రెస్ సర్కారు తీరు ఉన్నదని విమర్శించారు.

**హామీల అమలులో డొల్లతనం..**

స్వయంగా రేవంత్ సహా ప్రస్తుతం మీ కేబినెట్‌లో సహచరులుగా అనేకం మాట్లాడారన్నారు. నో ఎల్ఆర్ఎస్– నో బీఆర్ఎస్, మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.. రక్తాన్ని పీల్చాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. వీలైతే కట్టమాకండి. అప్పుల భారాన్ని ఎల్ఆర్ఎస్ రూపంలో ప్రజల మీద వేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు...ఎల్ఆర్ఎస్ పేరుతో దోచుకోవడానికి, దాచుకోవడానికి ప్రజల దగ్గర చిల్లిగవ్వ లేకుండా చేయడానికి కొత్త నాటకం అడుతున్నారని సీతక్క అన్నారు.. బీఆర్ఎస్ అయిపోయింది. ఎల్ఆర్ఎస్ అయిపోయింది. ఎంఆర్ఎస్ తెస్తడట. ఎంఆర్ఎస్ అంటే మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం కూడా తీసుకొస్తుందేమో అని సీఎం రేవంత్ రెడ్డి అన్నాడని హరీష్ రావు గుర్తు చేశారు. ఇక కోమటి రెడ్డి ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని ఏకంగా హైకోర్టులో పిల్ దాఖలు చేసారన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలపైన రూ.15వేల కోట్ల మేర ఎల్ఆర్ఎస్ చార్జీల భారం వేయడం పరిపాలనలో, హామీల అమలులో మీ డొల్లతనానికి నిదర్శనంగా నిలుస్తున్నదన్నారు. మాది ప్రజాపాలన అని డబ్బాకొట్టుకుంటున్న మీకు 25.44 లక్షల దరఖాస్తుదారుల కుటుంబాల ఆవేదన కనిపించడం లేదా అని హరీష్ ప్రశ్నించారు.

**కాంగ్రెస్ మెడలు వంచుదాం..**

తాము అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి తో పాటు ఇప్పుడు మంత్రులుగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క తదితరులు ఎల్ ఆర్ ఎస్ కు డబ్బులు వసూలు చేయొద్దని మీడియా ముందు చెప్పి మరీ, ఇప్పుడు ఎలా వసూళ్లకు దిగారని నిలదీశారు. ఇచ్చిన మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఏ ఒక్కరూ ఒక్క రూపాయి కూడా ఎల్ ఆర్ ఎస్ ఫీజు చెల్లించవద్దని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ మెడలు వంచే బాధ్యతను తాము తీసుకుంటామని ఆయన చెప్పారు.

# అమెరికాలో తెలంగాణ వాసి మృతి..

- సూర్యాపేట జిల్లాలో విషాదం



**జనపదం, నల్గొండ :** సూర్యాపేట జిల్లాకు చెందిన వ్యక్తి అమెరికాలో మరణించిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. అమెరికాలో ప్రమాదశాత్తు స్విమ్మింగ్ పూల్‌లో మునిగి తెలంగాణ వాసి మరణించాడు. వివరాలిలా ఉన్నాయి. సూర్యాపేట ఆత్మకూరు (ఎస్) మండలం పాతర్ల పహాడ్‌కు చెందిన నాగయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో చిన్నవాడు ప్రవీణ్ (41) హైదరాబాద్‌లో ఎమ్మెస్సీ చదివాడు. కొంతకాలం ఆస్ట్రేలియాలో ఉపాధ్యాయుడిగా పని చేశాడు. ఐదేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడ ఉపాధ్యాయుడిగా టీచర్‌గా స్థిరపడ్డాడు. అక్కడే తన భార్య శాంతితో కలిసి ఓ ఇంట్లో నివాసం ఉంటున్నాడు. అయితే భారతీయ స్థానిక కాలమాన ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు ఇంటి సమీపంలోని స్విమ్మింగ్‌పూల్ వద్దకు ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు అందులో మునిగి చనిపోయాడు. ప్రవీణ్ చనిపోయిన విషయాన్ని ఆయన భార్య శాంతి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెప్పారు. దీంతో పాతర్ల పహాడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా, ప్రవీణ్ మృతదేహాన్ని త్వరగా స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వం సహకరించి ఆదుకోవాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాల్ చేసి సహాయం అడిగారు.

# చదవాల్సిందే..

- విద్యార్థులు కుట్రలకు బలికావొద్దు..
- నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం
- త్వరలో 35 వేల ఉద్యోగాల భర్తీ
- చదువుకు తగ్గ శిక్షణ లేకపోవడం దురదృష్టకరం
- యువత కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ
- 15 రోజుల్లోగా యూనివర్సిటీలకు వీసీలు
- సీఎం రేవంత్ రెడ్డి
- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ




**జనపదం, హైదరాబాద్ :** నిరుద్యోగుల బలిదానాలతో అధికారంలోకి వచ్చిన వాళ్లు పదేండ్లు యువతను మోసం చేశారని, ఇప్పుడు అధికారం కోల్పోయి మళ్లీ యువతను రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారని, అలాంటి మోసకారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని, విద్య, విశ్వవిద్యాలయాలు, ఉద్యోగ నియామకాలు, ఉపాధి కల్పన, రైతుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిలో అర్హులైన 135 మందికి రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ముఖ్యమంత్రి చెక్కులను అందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ ద్రౌపది స్వయంవరం సమయంలో అర్జునుడి లక్ష్యం చేప కన్నుపై మాత్రమే కేంద్రీకృతమైనట్టు సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థుల లక్ష్యం కూడా ఫలితం సాధించడమే కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు ఇతర సమస్యలను పట్టించుకోవద్దని, ఏకాగ్రతతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. తెలంగాణ అభివృద్ధిలో ముందున్నా సివిల్స్ సాధనలో బీహార్, రాజస్థాన్ లతో పోల్చితే వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో సివిల్స్‌లో ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని సూచించారు. ప్రస్తుతం మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి రూ.లక్ష సాయం అందించామని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధిస్తే మరో రూ.లక్ష అందిస్తామని హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం ఇచ్చే లక్ష రూపాయలు పెద్ద మొత్తం కాకపోవచ్చని, కానీ మీ వెనుక మా సర్కారు ఉందనే ఆత్మవిశ్వాసం కల్పించడానికి భరోసా ఇస్తున్నామని తెలిపారు.

**15 రోజుల్లో వర్సిటీలకు వీసీల నియమాకం..**

మరో రెండు వారాల్లో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తామని, వర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గత ప్రభుత్వం దగ్గర డబ్బులున్నా ఎలాంటి పనులు ఏం చేయలేదని, ఇప్పటి ప్రజా ప్రభుత్వం మాత్రం విద్య, విశ్వవిద్యాలయాలు, ఉద్యోగ నియామకాలు, ఉపాధి కల్పన, రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్'ను ఏర్పాటు చేస్తున్నామని, మెగా డీఎస్సీ ద్వారా పెద్ద ఎత్తున టీచర్లను నియమించి ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నామని గుర్తుచేశారు. చదువులకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అగాధాన్ని పూడ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించామని, ఒలింపిక్స్ లో ఎక్కువ మెడల్స్ తెలంగాణ నుంచే సాధించేలా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. రైతుల రుణమాఫీ కోసం రూ. 31 వేల కోట్లు వెచ్చిస్తున్నామని సీఎం తెలిపారు.

**మళ్లీ యువతను రెచ్చగొట్టే కుట్రలు**

నిరుద్యోగుల బలిదానాలతో అధికారంలోకి వచ్చి, గడిచిన పదేండ్లు యువతను అడుగడుగునా మోసం చేసినవాళ్లు ఇప్పుడు అధికారం కోల్పోయి మళ్లీ యువతను రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారని, అలాంటి మోసకారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజా ప్రభుత్వంలో సీఎం నుంచి ఎమ్మెల్యే వరకు అందరూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, సమస్య ఏదైనా కలిసి చెప్పుకోవచ్చని అన్నారు. కాగా,, సింగరేణి సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ను ముఖ్యమంత్రి అభినందించారు. కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, గండ్ర సత్యానారాయణరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, డాక్టర్ కవ్వంపల్లి సత్యానారాయణ, ఖమ్మం, పెద్దపల్లి ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, గడ్డం వంశీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చెరువు పోయింది.. చూసిపెట్టండి..

- తుమ్మల చెరువుపై స్థానికుల ఆందోళన..
- మొత్తం కబ్జా అయిందని ఆరోపణలు..
- వెంచర్లు వెలసినట్టు ఆధారాలు..
- పోలీసులకు తుక్కుగూడ వాసుల ఫిర్యాదు..



**జనపదం, రంగారెడ్డి :** తమ ఏరియాలోని చెరువు కనిపించడం లేదని, దాని జాడ ఎలాగైనా కనిపెట్టాలని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన ప్రస్తుతం చర్చనీయాశంగా మారింది. కొన్నేళ్లుగా చెరువు ఆక్రమణల విషయమై గతంలో పలుమార్లు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని, మీరైనా కనిపెట్టాలని తుక్కుగూడ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైడ్రా దూకుడు ఓవైపు భయ పెడుతుంటే.. చెరువుల కబ్జాపై ప్రస్తుతం గ్రామాల్లో కదలిక వచ్చింది. చెరువులను కబ్జా చేసిన అంశాలపై ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఇప్పటికే కొన్ని నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు రాగా.. మరికొన్ని చోట్ల మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ప్రజలు... తమ చెరువు ఎక్కడో పోయిందని, దాన్ని వెతికి పెట్టాలంటూ రంగారెడ్డి జిల్లా పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కొత్త కంప్లైంట్ రాష్ట్రంలో చర్చగా మారింది. తుక్కుగూడలో 8 ఎకరాల్లో తుమ్మల చెరువు ఉండాలని, కబ్జా చేసి వెంచర్లు వేశారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. తుమ్మల చెరువును కొందరు కబ్జా చేసి వెంచర్లు వేశారని, దీంతో ప్రతి వర్షాకాలంలో వరద నీరు ఎటూ పోయే పరిస్థితి లేక పంటలు మొత్తం మునుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఈ విషయమై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల చుట్టూ తిరిగి తీవ్రంగా విసిగిపోయామని, ఇప్పటికైనా చెరువు ఆచూకీ వెతికిపెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. మీరే మాకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.

**హైడ్రా కూల్చివేతలు ముమ్మరం...**

మరోవైపు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. హైదరాబాద్ రాయదుర్గం మల్కం చెరువు సమీపంలోని ప్రభుత్వ భూమిలో కొందరు ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్నారు. శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో దాదాపు ఎకరం భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. నిర్మాణాల తొలగింపును స్థానికులు, నివాసితులు అడ్డుకున్నారు. అధికారుల కూల్చివేతలతో చిన్న పిల్లలు సైతం భయాందోళనలకు గురయ్యారు. రాయదుర్గం సర్వే నెంబర్ 3, 4, 5 లో మొత్తం ప్రభుత్వం స్థలం ఉంది. అందులో అక్రమంగా కొందరు శాశ్వత నిర్మాణాలు నిర్మించారు. వీటిపై హైడ్రాకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో హైడ్రా అధికారులు అక్కడికి వెళ్లి ఇళ్లను నేలమట్టం చేశారు. ఈ క్రమంలో స్థానికులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# పల్లా లాక్కున్నడు..

(మొదటిపేజీ తరువాయి) చేసుకున్నారని, మిగతా నాలుగు ఎకరాల తమ భూమిని పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరులతో కలిసి కబ్జా చేశారంటూ బాధితులు ఆరోపించారు.

**ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు..**

చెరువుల చుట్టూ కబ్జాలకు గురైన భూముల్లో ఆక్రమణలను హైడ్రా తొలిగిస్తున్న విషయం తెలిసిందే. కొన్ని అక్రమ కట్టడాలపై ఫోకస్ చేసిన హైడ్రా కూల్చివేతలకు ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఇదే సమయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు నమోదు కావడం హాట్ టాపిక్‌గా మారింది. మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌లో పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు నమోదైంది. చెరువును కబ్జా చేసి భారీ నిర్మాణాలు చేసినందుకు, ఎఫ్‌టీఎల్‌లో మెడికల్ కాలేజ్ కట్టారని ఇరిగేషన్ ఏఈ రమేష్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు ఫైల్ చేయగా, విచారణ కొనసాగుతున్నది.

**కబ్జా వివాదం ఇదే..**

ఘట్‌కేసర్ మండలంలోని వెంకటాపూర్‌లో సర్వే నెంబర్ 813లో నాదెం చెరువు ఉంది. దీని బఫర్ జోన్ పరిధిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి అనురాగ్ యూనివర్సిటీ, నీలిమ మెడికల్ కాలేజీ, ఇతర నిర్మాణాలు చేపట్టారని గణేష్ నాయక్ అనే వ్యక్తి గతంలోనే మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. సరైన స్పందన లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు కదలడం, పోచారం పీఎస్‌లో కంప్లయింట్ చేయడం చకచకా జరిగాయి.

**ఎకరన్నర భూమి ఆక్రమణ..**

సుమారు 60 ఎకరాల నాదెం చెరువుకు సంబంధించి 14 ఎకరాల బఫర్ జోన్ ఉంది. ఈ జోన్‌లో సుమారు ఎకరన్నర భూమిని ఆక్రమించి అనురాగ్ ఇన్‌స్టిట్యూషన్ అక్రమ నిర్మాణాలు చేపట్టిందనేది ఆరోపణ. ఓవైపు హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో అనురాగ్ యూనివర్సిటీ అక్రమ కట్టడాలను కూడా కూల్చివేస్తారని ప్రచారం జరుగుతుండగా, ఇదే సమయంలో కేసు నమోదు కావడం చర్చనీయాంశమైంది.

**హైకోర్టులో ఎదురుదెబ్బ..**

చెరువు భూమి కబ్జాకు సంబంధించి కేసు నమోదు కావడంతో పల్లా రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అనురాగ్ యూనివర్సిటీ నిర్మాణాలు కూల్చివేయకుండా స్టే కోరగా వాదనలు కొనసాగాయి. అనంతరం ఆయనకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని కోర్టు అధికారులను ఆదేశించింది. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని హైడ్రాకు స్పష్టం చేసింది. ఎఫ్‌టీఎల్‌లో ఉందా లేదా నిర్ధారించిన తర్వాతే ముందుకు వెళ్లాలని సూచించింది. నాదెం చెరువు బఫర్ జోన్‌లో తన యూనివర్సిటీ లేదని పల్లా తరఫున న్యాయవాదులు వాదించారు. యూనివర్సిటీ నిర్మించేటప్పుడు అన్ని అనుమతులు తీసుకున్నామని తెలిపారు. వాదనల అనంతరం, నిబంధనలకు అనుగుణంగా వెళ్లాలని హైకోర్టు తెలిపింది. అధికారులను బెదిరించి నాన్ ఎఫ్‌టీఎల్ సర్టిఫికెట్ తీసుకున్నారని పల్లాపై అభియోగాలు ఉన్నాయి. అగ్రికల్చర్ భూములను నాన్ అగ్రికల్చర్ కమర్షియల్ చేశారని, భవనాలు నిర్మించిన సర్వే నెంబర్లు అన్నీ ఎఫ్టీఎల్, బఫర్ జోన్ భూములని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంకటాపూర్ నాదెం చెరువు మధ్యలో అనురాగ్ యూనివర్సిటీ ఏర్పాటైందని, మట్టి పోయించి కట్టడాలు కట్టారని అంటున్నారు. హెల్త్ యూనివర్సిటీ క్యాంపస్ రూములు పెంచుతూ చెరువు శిఖంలోకి అడుగుపెట్టారని, ప్లేగ్రౌండ్ మొత్తం బఫర్ జోన్‌లోనే ఉందని చెబుతున్నారు. వెంకటాపూర్ చెరువును మొత్తం కబ్జా చేద్దాం అనుకుంటే రైతులు తిరగబడ్డారని అంటున్నారు.



# కాల్చండి.. కానీ కూల్చకండి..

- ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు
- పేదల ఉచిత విద్యను అడ్డుకోవద్దని వినతి
- కావాలనే కొంతమంది తప్పుగా చూపిస్తున్నారు..
- కక్షతోనే కూల్చివేతతో నోటీసులు
- హైడ్రా చర్యలపై అసహనం

**జనపదం, హైదరాబాద్:** హైడ్రా యాక్షన్ పై ఆక్రమణ దారుల్లో అలజడి మొదలైంది. సోషల్ మీడియాలో హైడ్రా కూల్చి వేతలపై వస్తున్న వార్తలపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండ్లగూడలో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందనే న్యూస్ పై స్పందించారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ బ్రదర్స్ స్కూల్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఆ క్రమంలో అక్బరుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి...ఆ స్కూల్ కూల్చకండి...పేదలకు ఉచిత విద్య అందించేందుకు 12 బిల్డింగులు నిర్మించా. వీటిని కావాలని కొందరు తప్పుగా చూపిస్తున్నారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడకండి అంటూ ప్రాధేయపడ్డారు.

**స్కూల్ కూలుస్తారా..?**

హైదరాబాద్ పరిసరాల్లో ఇతరులు కబ్జా చేసిన భూముల గురించి ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రతిపక్ష నేతలు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. సీఎం రేవంత్.. మీకు దమ్ముంటే ఆ నిర్మాణాలు కూల్చివేయాలని ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నారు. పాతబస్తీలో చెరువులు కబ్జాకు గురయ్యాయని బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి గుర్తుచేశారు. ఆ కబ్జాలు తొలగించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని అడిగారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ కాలేజీ నిర్మించారని గుర్తుచేశారు. ఆ కాలేజీని కూలుస్తారా అని అడిగారు. మజ్లిస్ పార్టీతో కాంగ్రెస్ పార్టీ సఖ్యతతో ఉంటోంది. ఈ క్రమంలో ఓవైసీ కాలేజీని కూలగొడతారా అని మహేశ్వర రెడ్డి ఛాలెంజ్ చేశారు. మహేశ్వర రెడ్డి కామెంట్ చేశారో లేదో.. ఆ వెంటనే అక్బరుద్దీన్ ఓవైసీ స్పందించారు.

**కక్షతోనే ఇలా..**

కొందరు మాపై కక్షగట్టి మరి నోటీసులు ఇస్తున్నారని అక్బరుద్దీన్ ఓవైసీ ఆవేదన వ్యక్తం చేశాడు. తమ విద్యా సంస్థలను కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ కూల్చినా కుతుబ్‌మినార్ కంటే ఎత్తైన భవనాలు నిర్మిస్తామని పేర్కొన్నారు. 40 వేల మంది విద్యార్థులకు ఉచితవిద్య అందజేస్తున్నామని చెప్పారు. తాను చేస్తున్న మంచి కార్యక్రమాలను మాత్రం అడ్డుకోవద్దు అని' అక్బరుద్దీన్ ఓవైసీ సూచించారు.



# ఆక్రమణపై హైడ్రా ఉక్కుపాదం..

- రాయదుర్గం మల్కం చెరువు వద్ద ఆక్రమణల కూల్చివేత

**జనపదం, హైదరాబాద్:** ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో రాయదుర్గం మల్కం చెరువు వద్ద ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన భవనాలను సోమవారం ఉదయం పోలీసు బందోబస్తు మధ్య శేరిలింగంపల్లి రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. చెరువు సమీపంలో ఎకరా భూమిలో ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు వాటిని తొలగిస్తున్నారు. ఇంట్లో ఉన్న వారిని బయటికి పంపించి మరీ ఇళ్లను కూల్చేస్తున్నారు. అయితే, అక్కడ నివాసముంటున్న వారు తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, నోటీసులు కూడా ఇవ్వకుండా కూల్చివేస్తున్నారని వాపోయారు. 40 సంవత్సరాలుగా పైగా ఇక్కడే ఉంటున్నామని, తమ ఇంటిని కూల్చేయడం సరికాదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# 31 వరకు వర్షాలు..



**జనపదం, బ్యూరో:** తూర్పు మధ్య, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో ఈ నెల 29వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. ఏపీ, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని పేర్కొంది. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. 28న ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో వానలు కురుస్తాయని పేర్కొంది. ఈ నెల 29, 30 తేదీల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది

# ఆర్టీసీలో జంగ్ సైరన్

- నేడు నల్లబ్యాడ్జీలతో రాష్ట్రవ్యాప్త నిరసన
- హామీలు అమలు చేయాలని డిమాండ్

**జనపదం, హైదరాబాద్ :** ఎన్నికల హామీలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు జంగ్ సైరన్ మోగించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 95 డిపోల పరిధిలో దాదాపు 35వేల మంది కార్మికులు కార్యక్రమంలో పాల్గొంటారని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్‌రెడ్డి, కన్వీనర్ మౌలానా, కో కన్వీనర్ యాదయ్య వెల్లడించారు. ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు ఎంజీబీఎస్ గౌలిగూడ బస్‌స్టేషన్‌లో ఉదయం 7 నుంచి 9గంటల వరకు, 10 నుంచి 11:30 గంటల వరకు తార్నాక దవాఖానలో, మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు సికింద్రాబాద్ పికెట్‌లో నిర్వహించే కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు పాల్గొనున్నట్టు తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా నిరసన కార్యక్రమం చేపట్టి సమస్యలను పరిష్కరించుకోనున్నట్టు స్పష్టంచేశారు. 3 వేల కొత్త నియామకాలు చేపడుతామని మూడు మాసాలుగా ఊదరగొడుతున్నా ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని, వెంటనే నియామకాల నోటిఫికేషన్ ప్రకటించాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి రాజిరెడ్డి, ప్రచార కార్యదర్శి కొవ్వూరు యాదయ్య డిమాండ్ చేశారు.

# ఉమెన్స్ టీ20 వరల్డ్‌కప్ కౌంట్ డౌన్ షురూ..

**సెప్టెంబర్ 28 నుంచి మ్యాచ్ లు**
**అక్టోబర్ 6న దాయాదుల ఫైట్**

జనపదం, స్పోర్ట్స్: ఐసీసీ ఉమెన్స్ టీ20 వరల్డ్‌కప్ 2024కి కౌంట్‌డౌన్ షురూ అయింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా అక్టోబర్ 3న మెగా టోర్నీ ప్రారంభం కానున్నది. వాస్తవానికి టీ20 వరల్డ్ కప్ బంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సి ఉండగా.. ఆ దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో యూఏఈకి తరలించారు. మ్యాచులన్నీ దుబాయి, షార్జాలో జరుగ నున్నాయి. వరల్డ్ కప్‌లో మొత్తం 10 జట్లు పాల్గొన నున్నాయి. ఐదేసి జట్ల చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఏలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు ఉన్నాయి. ఇక గ్రూప్-బీలో దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ స్కాట్‌లాండ్ ఉన్నాయి.

**ప్రాక్టీస్ మ్యాచ్‌లు..**

సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ ఒకటి వరకు పది ప్రాక్టీస్ మ్యాచులు జరుగనున్నాయి. టోర్నమెంట్‌లో ప్రతీ జట్టు నాలుగు గ్రూప్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఇందులో ప్రతీ గ్రూప్ నుంచి తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. సెమీస్ మ్యాచులు 17, 18 తేదీల్లో జరుగుతున్నాయి. అదే నెల 20న దుబాయి వేదికగా ఫైనల్ జరుగనుంది. సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచులకు రిజర్వ్ డే ఉంటుంది. దుబాయి, షార్జాల్లో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్, పాకిస్థాన్‌లు ఒకే గ్రూప్‌లో ఉండగా.. అక్టోబర్ 6న దుబాయిలో భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాక్‌తో తలప డనున్నది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు మొదలవ నున్నది. బీసీసీఐ ఇప్పటి వరకు టీ20 వరల్డ్ కప్‌కు జట్టును ప్రకటించాల్సి ఉంది.

# రోహిత్ వస్తే వేలంలో రికార్డు ధరే..



**ఫ్రాంచైజీల కన్ను అతడిమీదే..!**

**జనపదం, స్పోర్ట్స్:** వచ్చే ఏడాది జరుగబోయే ఇండియన్ ప్రీమియర్ మెగా వేలం ఆసక్తికరంగా మారనుంది. ఇప్పటికే హెడ్‌కోచ్‌లను మార్చిన ఫ్రాంచైజీలు ఐపీఎల్ టైటిల్ కల తీర్చే కెప్టెన్ కోసం ఎన్ని కోట్లు అయినా ఖర్చు పెట్టేందుకు రెడీ అయ్యారు. ఈసారి మెగా వేలంలో రికార్డు ధర పలికేవాళ్ల జాబితాలో ముంబై ఇండియన్స్ మాజీ సారథి రోహిత్ శర్మ పేరు వినిపిస్తోంది. గత ఐపీఎల్ సీజన్‌లో రోహిత్ శర్మను ముంబయి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించింది. దీంతో అతడు ఐపీఎల్ 2025 కంటే ముందే వేరే ఫ్రాంచైజీకి వెళ్లిపోతాడనే కథనాలూ వచ్చాయి. తాజాగా రోహిత్ వచ్చే మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకుంటాడని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీనినే పంజాబ్ కింగ్స్ డైరెక్టర్ సంజయ్ బంగర్ కూడా స్పందించడంతో ప్రస్తుతం ఈ విషయం చర్చ నీయాంశంగా మారింది.

**పంజాబ్ కెప్టెన్‌గానేనా?**

ఐపీఎల్ మెగా వేలంలో రోహిత్ శర్మ పంజాబ్ కెప్టెన్‌గా వెళ్లనున్నాడనే వార్తలు వినిపిస్తున్నాయి. 2024 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టును విజేతగా నిలిపిన రోహిత్ శర్మ క్రేజ్ మరింత పెరిగింది. ముంబయి జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మను తొలగించి, ఆ బాధ్యతలను హార్దిక్ పాండ్యకు అప్పగించింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ముంబయి ఇండియన్స్‌తో తన ప్రయాణాన్ని కొనసాగిస్తారా లేదా అనే ప్రశ్నలు చుట్టుముట్టాయి. ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయ వంతమైన కెప్టెన్‌గా ఎమ్ఎస్ ధోనీకి సమానంగా రోహిత్ ఉన్నాడు. రోహిత్ నాయకత్వంలో ముంబయి జట్టు 2013, 2015, 2017, 2019, 2020లో ఐపీఎల్ టైటిళ్లను కైవసం చేసుకుంది. రోహిత్ సారథ్యం లోనే అత్యంత ఆధిపత్య ఫ్రాంచైజీగా ముంబయి తనస్థానాన్ని పదిలం చేసుకుంది. ముంబయి ఇండియన్స్‌తో రోహిత్ ప్రయాణం 2011లో ప్రారం భమైంది. 2013 సీజన్‌లో రికీ పాంటింగ్ వైదొలిగినప్పుడు అతను కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు.

**రికార్డులు సృష్టిస్తాడు**

ఐపీఎల్ 2025 మెగా వేలంలో రోహిత్ శర్మ తన పేరును నమోదు చేసుకుంటాడనే అనే వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. రోహిత్ శర్మను పంజాబ్ దక్కించుకుంటుందా అనే ప్రశ్నను ఆ టీమ్ పంజాబ్ కింగ్స్ డైరెక్టర్ సంజయ్ బంగర్‌ను ఓ పాడ్ కాస్ట్‌లో అడిగారు. దీనిపై 'రోహిత్ మెగా వేలంలోకి వస్తే రికార్డులు సృష్టిస్తాడు. అత్యధిక ధరను సొంతం చేసుకుంటాడు. అయితే, అతడిని పంజాబ్ దక్కించుకుంటుందా? లేదా? అనేది పర్సులో సొమ్మును బట్టే తేలుతుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి అతడిని సొంతం చేసుకోవడం మాకు చాలా కష్టమే' అని బంగర్ బదులిచ్చారు.

# జై షా ప్లేస్ లో రోహాన్ జైట్లీ

**బీసీసీఐ సెక్రటరీ ఆయనకే..**



**జనపదం, ఢిల్లీ:** బీసీసీఐ సెక్రటరీ జై షా ఐసీసీ చైర్మన్ పదవి చేపట్టబోతున్నారు. ఇందుకు సంబంధించి రంగం సిద్ధం అవుతోంది. ఐసీసీ చైర్మన్ పదవికి జై షా పోటీ చేసేందుకు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మద్దతు ఇస్తున్నాయి. జై షా ఐసీసీలో కీలక పదవి చేపట్టడం దాదాపు ఖాయమే. మరి బీసీసీ కార్యదర్శి పదవి ఎవరిని వరించనుందనేది హాట్ టాపిక్ అవుతోంది. ఆ పదవి రోహన్ జైట్లీకి దక్కే అవకాశం ఉంది. రోహన్ జైట్లీ దివంగత అరుణ్ జైట్లీ కుమారుడు అనే సంగతి తెలిసిందే. రోహన్ జైట్లీ ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు. మిగతా వారి కన్నా రోహన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోందని దైనిక్ భాస్కర్ హిందీ డైలీ రిపోర్ట్ చేసింది.

**గ్రెగ్ నిరాసక్తి**

ఐసీసీ నిబంధనల మేరకు 16 మంది ఐసీసీ డైరెక్టర్లు ఆగస్ట్ 27వ తేదీ లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఐసీసీ చైర్మన్ గ్రెగ్ బార్క్లే మరోసారి చైర్మన్ పదవికి పోటీ చేసేందుకు సుముఖంగా లేరు. ఇప్పటికే రెండుసార్లు ఆయన ఐసీసీ చైర్మన్‌గా వ్యవహరించారు. గ్రెగ్ ఇంట్రెస్ట్ చూపించక పోవడం జై షాకు కలిసి వస్తోంది. అన్ని కుదిరి ఐసీసీ చైర్మన్ పదవిని జైషా చేపడితే 36 ఏళ్ల వయస్సులో పదవి చేపట్టి చరిత్ర సృష్టిస్తారు.దీనికి తోడు భారత దేశం నుంచి ఐసీసీ చైర్మన్ పదవి చేపట్టిన ఐదో వ్యక్తిగా జై షా నిలుస్తారు. ఆయన కన్నా ముందు జగ్‌మోమన్ దాల్మియా, శరద్ పవార్, ఎన్ శ్రీనివాసన్, శశాంక్ మనోహర్ ఐసీసీ చైర్మన్ పదవిని చేపట్టారు.


# వినేశ్ ఫోగట్‌కు గోల్డ్ మెడల్



జనపదం, స్పోర్ట్స్: పారిస్ ఒలింపిక్స్ లో అన ర్హతకు గురైన భారత మహిళా రెజ్లర్ వినేశ్ ఫోగట్ ను రోహ తక్ లోని (హర్యానా) సర్వ్ ఖాప్ పంచాయతీ బంగారు పతకంతో సత్క రించింది. ఈ సందర్భంగా ఫోగట్ మాట్లాడుతూ... మా పోరాటం ముగియలేదని, మా బిడ్డల పరువు కోసం ఇప్పుడే మొద లైందని చెప్పింది. తనను సన్మానించిన ఖాప్ పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. ఖాప్ పెద్దలు తనకు మద్దతుగా నిలువడం సంతోషంగా ఉందని పేర్కొంది. వారిచ్చిన ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనని చెప్పింది.


## CINEMA NEWS సినిమా పదం

# నరసింహ నాయుడు రీ-రిలీజ్




**నందమూరి నటసింహం బాలకృష్ణ** సినీ పరిశ్రమలో 50 ఏళ్ల కెరీర్‌ని పూర్తి చేసుకు న్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానం వేడుకను ఘనంగా నిర్వ హించేందుకు టాలీవుడ్ సిద్ధమవుతోంది. ఈ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. ఇక నందమూరి బాలకృష్ణ కెరీర్‌లో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన 'నరసింహ నాయుడు' మూవీని రీ-రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఆగస్టు 30న 'నరసింహ నాయుడు' 4K వెర్షన్ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. దీంతో నందమూరి అభిమానులు ఈ సినిమాను మరోసారి బిగ్ స్క్రీన్‌పై చూసేందుకు ఆసక్తిగా ఉన్నారు. మాస్ చిత్రాల దర్శకుడు బి.గోపాల్ తెరకె క్కించిన 'నరసింహ నాయుడు' సినిమాలో సిమ్రాన్, ప్రీతి ఝంగియాని హీరోయి న్లుగా నటించారు. ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందించారు. మరి 'నరసింహ నాయుడు' రీ-రిలీజ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# ఓటీటీలోకి గాడ్జిల్లాXకాంగ్



**గాడ్జిల్లా** చిత్రాల క్రేజ్ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విజువల్ వండర్ గా తెరకెక్కే ఈ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయాలతో పాటు భారీ వసూళ్లను కూడా రాబడుతూ రికార్డ్స్‌ను క్రియేట్ చేస్తుంటాయి. మాన్‌స్టర్ యూనివర్స్‌లో భాగంగా ఇప్పటివరకు ఈ ఫ్రాంచైజీ నుంచి 4 సినిమాలు రాగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టు కున్నాయి. అయితే రీసెంట్‌గా ఈ ఫ్రాంచైజ్ నుంచి వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం గాడ్జిల్లా x కాంగ్: ది న్యూ ఎంపైర్. ఆడమ్ విన్ గార్డ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్ 12 2024న ఇంగ్లిష్‌తో పాటు, తమిళ్, హిందీ, తెలుగు తదితర భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో సినిమాలో ఆగస్టు 29 నుంచి ఇంగ్లిష్‌తో పాటు హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, బెంగాలీ మరియు మరాఠీ భాషలలో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు జియో ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది.

# చీరకట్టులో నబా

మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసి హీరోయిన్ గా మారిన నభా నటేష్ అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ట్రెండీగా నిలుస్తోంది. హాట్ ఫొటోలే కాదు.. చీరకట్టుతోనూ అదరహో అనిపిస్తోంది. ప్రస్తుతం మీడియం రేంజ్ సినిమాలు చేస్తూ కెరీర్లో ముందుకు సాగుతోంది. యాక్సిడెంట్ అయినా తర్వాత కొంత కాలం విరామం తీసుకుని డార్లింగ్ తో నభా నటేష్ రీ ఎంట్రీ ఇచ్చింది. ప్రియదర్శితో జోడీగా నభా నటేష్ నటించిన ఈ మూవీ మిక్స్ డ్ టాక్ సొంతం చేసుకుంది. అయితే ఈ మూవీలో ఈ సొయగాల సుందరి తన నటనతోనే కాదు.. అందాల విందుతోనూ అందరి మనసు దోచేసింది.



# సుందరకాండ..

కంటెంట్ ఉన్న చిత్రాలను సెలెక్ట్ చేసే హీరోగా నారా రోహిత్‌కి పేరుంది. ఈసారి ఓ కంప్లీట్ మేకోవర్‌తో కామెడీ ఎంటర్‌టైనర్ కథను ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. 'సుందరకాండ' అనే సినిమాలో నారా రోహిత్ నటిస్తుండగా, ఈ చిత్ర టీజర్‌ను తాజాగా రిలీజ్ చేశారు. తాను పెళ్లి చేసుకోబోయే అమ్మాయిలో ఓ ఐదు లక్షణాలు ఉండాలని కోరే అబ్బాయి పాత్రలో నారా రోహిత్ ఈ సినిమాలో నటిస్తున్నాడు. ఇక ఈ క్రమంలో అతడికి ఏ అమ్మాయి సెట్ కాకపోవడం.. దీంతో ఫ్యామిలీ మెంబర్స్ ఆందోళన పడటం వంటి నేపథ్యంలో ఈ సినిమా కథ సాగ నుందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. నారా రోహిత్ అనుకున్న ఐదు లక్షణాలు కలిగిన అమ్మాయి అతడికి దొరుకుతుందా లేదా అనేది సినిమాలో చూడాల్సిందే. ఈ సినిమాలో శ్రీదేవి విజయ్ కుమార్, వీర్తి వాఘని, నరేష్, వాసుకి ఆనంద్ తది తరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను వెంకటేష్ నిమ్మలపూడి డైరెక్ట్ చేస్తుండగా.. సంతోష్ చిన్నపోల్ల, గౌతమ్ రెడ్డి, రాకేశ్ మహంకాళి ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ సినిమాను అతి త్వరలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు.




# మత్తు వదలరా-2




**శ్రీ సింహ**, కమెడియన్ సత్య ప్రధాన పాత్రల్లో, రితేష్ రానా దర్శకత్వంలో తెరకె క్కిన కామెడీ ఎంటర్టైనర్ మత్తు వదలరా. ఈ చిత్రం డిసెంబర్ 25, 2019 లో రిలీజై ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రానికి సీక్వెల్ ను ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. మత్తు వదలరా-2 పేరిట ఈ చిత్రం సీక్వెల్ తెరకె క్కుతుంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ ను మేకర్స్ ప్రక టించారు. సెప్టెంబర్ 13, 2024 న వరల్డ్ వైడ్ గా థియేటర్లలోకి రాబోతుంది. ఇదే విషయాన్ని ఒక ఇంట్రెస్టింగ్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. శ్రీ సింహ మరియు సత్య ఉన్న ఈ పోస్టర్ ఆకట్టుకుంటుంది. ఇద్దరి చేతిలో గన్ లు ఉన్నాయి. వారిని ఎవరో గన్ లతో ఎటాక్ చేస్తున్నట్లు గా పోస్టర్ ఉంది.

# అమెరికాలో ఫుల్ ప్రీ సేల్స్

**టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని** నటిస్తున్న చిత్రం సరిపోదా శనివారం. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తుండగా.. గ్యాంగ్‌లీడర్ ఫేం ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఆగస్టు 29న విడుదల కానుంది. ఇతర భాషల్లో Suryas Saturday టైటిల్‌తో విడుదలవు తోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో నానికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. యూఎస్ఏ ప్రీమియర్స్ కోసం అడ్వాన్స్ బుకింగ్స్ అద్భుతంగా సాగుతున్నాయి. అమెరికాలో నానికి ఎలాంటి క్రేజ్ ఉందో ఈ ఒక్క విషయంతో అర్థం చేసుకోవచ్చు. ప్రీ సేల్స్ ట్రెండ్ బ్లాక్ బస్టర్ దసరాను మించి ఉండబో తున్నాయనే టాక్ నడుస్తోంది. ఇక యూఎస్ఏలో సరిపోదా శనివారం ప్రీమియర్ షోల కోసం ప్రీ సేల్స్ ఇప్పటికే రూ.కోటి 67 లక్ష లకుపైగా కలెక్షన్ మార్క్‌ను అధిగ మించింది. విడుద లకు మరో మూడు రోజులున్న నేపథ్యంలో దసరా మార్క్‌ను చెరిపేయడం ఖాయమనే చర్చ జరుగుతోంది.



# మంచు వారి మూడోతరం

మంచు ఫ్యామిలీ నుంచి మరో తరం ఎంట్రీ ఇస్తుంది. టాలీవుడ్ సీనియర్ కథానాయకుడు మంచు మోహన్ బాబు మనవడు, మంచు విష్ణు కొడుకు అవ్రామ్ 'కన్నప్ప'లో చిత్రంలో ఓ కీలకమైన పాత్రలో నటించబోతున్నాడు. సోమవారం కృష్ణాష్టమి పండుగా సందర్భంగా చిత్రబృందం విషెస్ తెలుపుతూ.. అవ్రామ్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇక అవ్రామ్ ఇందులో తిన్నడు అనే పాత్రలో నటించనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. కన్నప్ప(మంచు విష్ణు) చిన్నప్పటి పాత్ర తిన్నడు గా అవ్రామ్ కనిపించనున్నట్లు వెల్లడించింది. ఇక మంచు కుటుంబం నుంచి మూడో తరం ఎంట్రీ ఇస్తుండటంతో అభి మానులతో పాటు నెటిజన్లు శుభాకాం క్షలు తెలుపుతున్నారు.




Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com